SN – 081

-5-

**I Semester B.A./B.Sc./B.Com./B.B.M./B.H.M./B.C.A./B.Sc. (FAD)**
**Examination, November/December 2014**
**(Freshers) (2014 – 15 and Onwards )**
**(CBCS)**
**LANGUAGE TELUGU (Paper – I)**
**Classical Poetry, Prose and Grammar**

Time : 3 Hours                                                                 Max. Marks : 70

I. క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయునది. **(10×1=10)**

1) బకవధ పద్యభాగము ఏ గ్రంథము నుండి గ్రహింపబడినది.

   1) శృంగార నైషధము  2) ఆంధ్ర మహాభాగవతము

   3) మనుచరిత్ర  4) ఆంధ్ర మహాభారతము

2) తిక్కన సోమయాజికి గల బిరుదము.

   1) ఆదికవి  2) శబ్దశాసనుడు

   3) కవిబ్రహ్మ  4) కవిసార్వభౌముడు

3) శ్రీనాథుడు రచించిన మీ పద్యభాగము పేరు

   1) మాతృశాపము  2) వ్యాసుని కోపము

   3) బక వధ  4) వేమన

4) అనంతామాత్యుని కాలము

   1) 1225  2) 1325

   3) 1435  4) 1545

5) 'కవిత్వాభిరుచులు ప్రాతవీ – క్రొత్తవీ' అను పాఠ్యభాగమును రచించిన కవి.

   1) రాయప్రోలు సుబ్బారావు  2) జి.వి. కృష్ణారావు

   3) నాయని కృష్ణకుమారి  4) అప్పజోడు వెంకటసుబ్బయ్య

6) 'కన్ను' పాఠ్యభాగము ఏ సంపుటి నుండి గ్రహింపబడినది.

   1) షట్పది  2) వ్యాసమంజరి

   3) రామాయణ పాత్రలు  4) భారత పాత్రలు

7) ఏ కులం వారైనా ఏ మతం వారైనా కడకు మృత్యువుకు తల వంచవలసినదే అని చెప్పిన కవి

   1) తిక్కన  2) నన్నయ

   3) వేమన  4) పోతన

P.T.O.

8) "ఆడబిడ్డయింటి కోడలికి అర్థ మొగుడు". ఈ వాక్యము ఏ పాఠ్యభాగములోనిది ?

1) కన్ను
2) వేమన
3) తెలుగు సామెతలు
4) మాతృశాపము

9) కద్రువ ఎవరికి తల్లి ?

1) రాక్షసులు
2) దేవతలు
3) పక్షులు
4) నాగులు

10) వ్యాసుని శిష్యులు ఎవరు ?

1) పరాశరుడు
2) పరశురాముడు
3) విశ్వామిత్రుడు
4) వైశంపాయనుడు

II. క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలను వ్రాయునది. **(3×4=12)**

1) కర్మ విపా కంబు గడవంగ లావె.
2) ఏను అసత్య వచనురాలనె ?
3) ఎట్లయిననయ్యెను బాపము సేయవచ్చునే.
4) అతడు నిజమైన మానవతావాది.
5) భాష బంగారం వంటిది.

III. క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి **ఒకదానికి** గద్యభాగము నుండి **ఒకదానికి** సమాధానము వ్రాయునది. **(2×8=16)**

పద్యభాగము

1) వినత కద్రువుల సంవాదమును వివరించునది.
2) భీమసేనుని బల పరాక్రమములను వివరించునది.

గద్యభాగము

3) కన్ను ప్రాధాన్యమును వివరించునది.
4) కవిత్వాభిరుచులు ప్రాతవీ–క్రొత్తవీ వివరించునది.

IV. క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి **రెండింటికి** గద్యభాగము నుండి **రెండింటికి** సంక్షిప్తముగా సమాధానములు వ్రాయునది. **(4×3=12)**

పద్యభాగము

1) సురవెందుకు ప్రసన్నులైరి ?
2) విశాలాక్షి వ్యాసునకు భిక్ష పెట్టిన విధము వ్రాయునది.
3) 'బకాసుర వధ' ననుసరించి కుంతీదేవి గుణముల నభి వర్ణించునది.

గద్యభాగము

4) 'వ్యక్తిగత వివేచనాసంబంధి' సామెతలను వ్రాయునది.
5) వేమన సాంఘిక దురాచారములను ఖండించిన విధమునెన్నునది.
6) నన్నయ 'ఆంధ్రులకు పాస్యుడు అమృత ప్రదాత' వివరించునది.

V. క్రింది పద్యములలో **ఒకదానికి** భావము వ్రాయునది. **(1×5=5)**

1) ఇంచుక యేని బాపమున కెన్నడురోయక యెల్లవారి బా
ధించి మనుష్యమాంసములు డించును గ్రొవ్వితి వానినెల్ల గ్ర
క్కించెద నీమదాంధ్య ముడిగించెద నిప్పుడు కాలు ప్రోలి కే
గించెద జక్క నైనిలుము గిట్టి రణంబున రాక్షసాధమా.

2) "గుమ్మెడు పాల నాసుతునకుం బరితృప్తి జనించుగాని మాం
సమ్ము సమస్తముం గొనక చాలదు నీయుదరాగ్ని, కైన ని
క్కమ్ముగ నిందులో ప్రథమ కార్య వినిర్గతినీ వెఱుంగవే
పొమ్మనవన్న ! వ్యాఘ్ర కులభూషణ ! చయ్యన బోయివచ్చెదన్".

VI. a) క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయునది. **(3×3=9)**

1) నీవేమి
2) కూడియుండు
3) తీండ్ర సాలగ
4) ఇత్తునువు
5) వేల్పుటావు.

b) క్రింది పద్యపాదమునకు **గణవిభజన** చేసి, **యతిని** గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది. **(1×3=3)**

ఆ కంఠంబుగ వేడ్క మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా

c) క్రింది పద్యమునందలి **అలంకారమును** వివరించునది. **(1×3=3)**

అనిన బులిగోవు పైనె
త్తిన కేలును, భీషణాకృతియు బటమున వ్రా
సిన చిత్తరు రూపువిధం
బున ఖచరుల కద్భుతంబు పాదలగనుండెన్.